بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 24.02.2017 (Telugu)**

**మన హృదయాల స్థితి అల్లాహ్ తఆలాకు తెలుసు. అందుకే ప్రదర్శన నిమిత్తం చేసిన మన కర్మలను అతను ఆమోదించడు. కఠిన పరిస్థితుల నుండి బయట పడుటకు ఒకే ఒక్క మార్గము గలదు. అనగా నిస్వార్థముగా తమ ప్రార్థనలను, తమ దుఆలను చేయుచు అల్లాహ్ తఆలా ఎదుట మోకరిల్లవలెను, ఇస్తిగ్ఫార్ వైపు అధిక దృష్టి సారించవలెను, దాన ధర్మముల వైపు శ్రద్ధ చూపవలెను.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 24.02.2017 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

నేటి ప్రపంచ పరిస్థితులు అందరికి తెలిసినవే. నలు వైపుల పీడనము, మోసము రాజ్యమేలుచున్నది. ఇస్లాం వ్యతిరేక శక్తులు ఈ పరిస్థితులకు ముస్లిములను బాధ్యులుగా చేయుచున్నవి. పలు ముస్లిం వర్గములు, సంస్థలు ఇస్లాం పేరున హింస, దౌర్జన్యమునకు పాల్పడుచున్న విషయమే వాస్తవమే. ఇస్లాం బోధనకు దీనితో దూర సంబంధము కూడ లేదు. కాని ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారము ముస్లిములలో ఈ పిరిస్థితులు పుట్టించబడినవి, పుట్టించబడుచున్నవి. తమ స్వార్థముల కొరకు ఇటువంటి శక్తులకు లొంగిపోయే స్వార్థపరులైన ముస్లిములు, దాంబికులే అధికంగా ఇస్లాంకు నష్టము కలిగించారు. ఏది ఏమైనప్పటికి ప్రపంచ స్థితులు చాలా కిష్టమైపోయినవి. కొందరు ముస్లిముల పొరపాటు చర్యల వలన ఇస్లాంను అపనిందకు గురి చేయు అవకాశము లభించుచున్నది. కనుక అహ్మదీ ముస్లిములమైన మనము కూడ ఇబ్బందికి గురగుచున్న విషయము విధితమే. మన గురించి తెలిసిన వారికి అహ్మదియ్య బోధన, ఆచరణ ప్రేమానురాగము, సోదరభావము తప్ప మరేమియును కాదని తెలుసు. కాని ముస్లిములు, ఇస్లాం గురించి మీడియా చూపిన విధముగనే మనలను కూడ సాధారణ వ్యక్తులు చూస్తారు. కొన్ని దేశముల మతతత్వ సంస్థలు, పార్టీలు ఏ విషయమును వినుటకు సిద్ధముగా లేవు. ప్రతికూల ధోరణులు, ఆలోచనల ప్రకారమే ఆచరించుటకు పట్టుబట్టుచున్నవి. ఇదే విధముగా ఇప్పుడు యూరప్‌లోని ఇతర దేశములలో కూడ రైటెస్ట్ బలపడుచున్నవి. అమెరికా సంగతి అందరికి తెలిసినదే. అహ్మదీయులు ముస్లిములు అయినందుకే కాక అహ్మదీయులైనందుకు ముస్లిం దేశములలో కూడ ఈ బాధలను ఎదుర్కొంటున్నారు. అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు వచ్చిన అవతారున్ని మనము విశ్వసించుటయే దీనకంతటికి కారణము. పాకిస్తాన్‌లో క్రూరమైన చట్టము వలన మౌల్వీకు పూర్తిగా హద్దులు దాటిపోయారు. మౌల్వీల భయముతో న్యాయస్థానములు కూడ న్యాయము చేయలేకపోవుచున్నవి. కాని ఇప్పుడు ద్వీపములలో కూడ న్యాయస్థానములు ఇదే పద్ధతలును అవలంభించి ఈ మౌల్వీల భయముతో తప్పుడు నిందలు మోపి అమాయక అహ్మదీయులను కారాగారములకు పంపుచున్నారు. ప్రస్తుతం అక్కడ అహ్మదీ అయినందున 16 మంది అహ్మదీయులు కారాగార శిక్ష అనుభవించుచున్నారు. ఇటువంటి స్థితిలో ఒక అహ్మదీ ఏమి చేయవలెను. మన దగ్గర ప్రాపంచిక ప్రభుత్వము లేదు, ప్రాపంచిక ధనము లేదు, నూనె డబ్బులు లేవు. అవును ఒక వస్తువు గలదు. దీని వైపు ప్రతి అహ్మదీ అధిక శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. అదేమనగా ప్రార్థనలు, దాన ధర్మములు, ఇస్తిగ్ఫార్ ద్వారా అల్లాహ్ తఆలా సామీప్యమును పొందుట. ఈ విషయములే అల్లాహ్ తఆలా కరుణను ఉద్రేకించును, తద్వారా మానవుడు అల్లాహ్

తఆలా శరణమును పొందును. అల్లాహ్ తఆలా కరుణను పొందు మార్గములివి. మానవునిలో అనన్య లోపములు యుండును. కొన్ని సార్లు ప్రాపంచిక పనులలో నిమగ్నమై మనము మన ప్రార్థనల హక్కును కూడ చెల్లించము. వ్యక్తిగత ఇబ్బంది ఎదురైనప్పుడు కొంత వరకు దానము చేయుటకు శ్రద్ధ కలుగును అంతే. అల్లాహ్ తఆలా శుభములను పొందదలచినచో, అతని కరుణను ఉద్రేకించదలచినచో, శత్రువుల, వ్యతిరేకుల ప్రయత్నములను విఫలము చేయదలచినచో అల్లాహ్ తఆలా ప్రీతిని పొందు, అతని క్షమాపణను పొందు మార్గముల వైపు మనము దృష్టి సారించవలసిన అవసరమున్నది. నేను పశ్చత్తాపము, దానములను ఆమోదిస్తానని అల్లాహ్ తఆలా తెలిపెను. కనుక మీరు పశ్చత్తాపము, ఇస్తిగ్ఫార్ వైపు దృష్టి సారించగలరు తద్వారా నేను మీ కష్టములను దూరము చేస్తాను, మీ ఆందోళనలను తొలగిస్తాను, మిమ్ములను నాకు దగ్గరగా చేసకుంటాను. మీ గత పాపములను క్షమిస్తాను, మీరు సరియైన దాసులగుదురు, మిమ్ములను కరుణిస్తాను. అల్లాహ్ తఆలా ఇట్లనెను.

اَلَمۡ يَعۡلَمُوۡۤا اَنَّ اللّٰهَ هُوَ يَقۡبَلُ التَّوۡبَةَ عَنۡ عِبَادِهٖ وَيَاۡخُذُ الصَّدَقٰتِ وَاَنَّ اللّٰهَ هُوَ التَّوَّابُ الرَّحِيۡمُ (అత్తౌబహ్:104) అనగా కేవలము అల్లాహ్‌యే తమ దాసుల క్షమాపణను మన్నించునని, దానములు స్వీకరించునని వారికి తెలియరాలేదా? క్షమాపణనలు స్వీకరించేవాడే అల్లాహ్ పరమకారుణ్యమూర్తి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. సద్ఖ అను పదము సిద్ఖ్ నుండి వెలువడినది. ఎవరైనా అల్లాహ్ తఆలా మార్గములో దానమిచ్చినప్పుడు అతడు అల్లాహ్ తఆలాతో సత్యము, నిజమైన సంబంధము కలిగియున్నాడని తెలియును. దుఆతోనే హృదయముపై దుఃఖము, ఏడ్పు స్థితి ఏర్పడును. దుఆలో ఒక త్యాగము గలదు. సత్యము, దుఆ అను రెండు విషయములు ఏర్పడినచో ఎంతో ఉపయోగకరమగును.

కనుక ఇస్తిగ్ఫార్ కూడ దుఆయే. మానవుడు తమ పాపములను, తమ బలహీనతలను జ్ఞప్తియందుంచుకొని దుఆ చేసినప్పుడు ఒక దుఃఖము, ఉద్రేకము ఏర్పడును. శ్రద్ధ అల్లాహ్ తఆలా వైపు వుండే బదులు మరో చోట పెట్టి కేవలం నోటితో అస్తగ్ఫిరుల్లాహ్ అస్తగ్ఫిరుల్లాహ్ అనడంతో లాభము లేదు. అల్లాహ్ తఆలా దుఆలను వినును. ఇబ్బందికర పరిస్థితిలో అల్లాహ్ తఆలా కరుణను పొందుటకు దానములివ్వబడును. అల్లాహ్ తఆలా వాటిని ఆమోదించును. ఇక ముందు నేను నా లోపముల నుండి దూరముండుటకు శక్తిమేర ప్రయత్నిస్తానని దాసులు ప్రతిజ్ఞ చేసినప్పుడు, దాసుడు అల్లాహ్ తఆలా కరుణను పొందుటకు ప్రయత్నించినప్పుడు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మనకిట్లు శుభవార్తనందించెను. నా దాసులకిట్లు తెలుపుము. నా దాసుడు నా వైపు ఒక అడుగు నడిచి వచ్చినచో నేను అతని వైపు రెండు అడుగులు నడిచివస్తాను. నా దాసుడు వేగంగా నడిచి నా వైపు వచ్చినచో నేను పరుగెత్తుకుంటూ వస్తాను. వాస్తవానికి అల్లాహ్ తఆలా కరుణ అంతముకానిది.

మన హృదయాల స్థితి అల్లాహ్ తఆలాకు తెలుసు. అందుకే ప్రదర్శన నిమిత్తం చేసిన మన కర్మలను అతను ఆమోదించడు. అల్లాహ్ తఆలా ఎంత దయామయుడనగా ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. దానమిలిచ్చుటకు స్థోమతి లేనిచో మంచి మాటలను ఆచరించుట, చెడు విషయముల నుండి దూరముండుట వలన వారికి దానము చేసినట్లు పుణ్యము లభించును.

కఠిన పరిస్థితుల నుండి బయట పడుటకు ఒకే ఒక్క మార్గము గలదు. అనగా నిస్వార్థముగా తమ ప్రార్థనలను, తమ దుఆలను చేయుచు అల్లాహ్ తఆలా ఎదుట మోకరిల్లవలెను, ఇస్తిగ్ఫార్ వైపు అధిక దృష్టి సారించవలెను, దాన ధర్మముల వైపు శ్రద్ధ చూపవలెను. ఇస్తిగ్ఫార్ వాస్తవమును ప్రస్తావించుచు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

పాపము అను కీటకము మానవుని రక్తములో కలిసియున్నది. కనుక దాని చికిత్స ఇస్తిఘ్ఫార్‌తోనే అగును. ఇస్తిఘ్ఫార్ అనగానేమిటి ? సంభవించిన పాపముల దుష్ఫలితాల నుండి అల్లాహ్ తఆలా రక్షించుగాక! మానవునికి శక్తి యున్నను ఇంకా సంభవించనివి సంభవించకుండుట. ఆ పాపములు మనతో సంభవించకుండా లో లోపలే దహనమైపోవును గాక! ఈ సమయము చాలా భయపడవలసినది. అందుకే పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్‌లో నిమగ్నమగుము. తమ ఆత్మ పరిశీలన చేసుకొనుము. శిక్ష రాక ముందే దాన ధర్మముల చేసినచో శిక్షలు తప్పిపోవునని ప్రతి ధర్మము, వర్గము, గ్రంథములు గల వారు విశ్వసించుతారు. కాని శిక్ష అవతరించినచో ఆపలేరు. మీ వంతు రాకుండా అల్లాహ్ తఆలా మిమ్ములను రక్షించుటకు మీరు కూడ పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్‌లో నిమగ్నమగుము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తుతం ఇవి చాలా చిన్న కష్టములే. కాని ప్రపంచము ఎటువైపు పరుగెత్తుచున్నదో, మానవుడు ఎలా హద్దులు దాటుచున్నడో, అల్లాహ్ తఆలాకు కోపము తెప్పించే పనులు ఎలా జరుగుచున్నవనగా మానవుడు స్వయాన తన వినాశనమును తానే కొనితెచ్చుకుంటున్నాడు. ఈ ప్రపంచము అల్లాహ్ తఆలాకు కోపము కలిగించుచున్నవి. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించే వారు తమను తాము ఈ దుష్ప్రభావముల నుండి రక్షించుకొంటూ పశ్చత్తాపము, ఇస్తిఘ్ఫార్‌పై అధిక దృష్టి సారించి ప్రపంచమునకు కూడ అల్లాహ్ జ్ఞానము ప్రసాదించాలని ప్రార్థన చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ప్రార్థన చాలా పెద్ద విజయమునకు సురక్షిత కవచం. రోధన, దుఆ వలన యూనుస్ జాతి శిక్ష నుండి రక్షించబడెను. దాన ధర్మములు, రోధన నేరముల నుండి రక్షించునను ఒక గుణపాఠము దీనితో లభించును. స్వప్న వివరణలో ధనమును కార్జముతో పోల్చబడెను. అందుకే దానములిచ్చుట ప్రాణమిచ్చుటతో సమానము. మానవుడు దానము చేయునప్పుడు ఎంతో సత్యము, స్థిరత్వము చూపును. వాస్తవానికి ఆచరణ రూపంలో చేసి ఒక విషయమును చూపనంత వరకు కేవలం నోటి మాటలతో ఏమియును ఒరగదు. సత్యలకు గుర్తింపునించునందుకే దీనిని సత్యము అని అంటారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దుఆ వైపు శ్రద్ధ కలుగుటకు, ఇస్తిఘ్ఫార్ వైపు శ్రద్ధ కలుగుటకు, ఇతర సత్కార్యముల వైపు శ్రద్ధ కలుగుటకు గృహములలో పుణ్యముల గురించి చర్చ జరగవలెను. ఈ నీరుతోనే పుణ్యము ప్రగతి చెందును. విశ్వాసము దృఢమగును. అల్లాహ్ తఆలా శుభములను పొందుటకు క్రమం తప్పకుండా ప్రార్థించుటతో పాటు అన్ని రకాల దౌర్జన్యము, హింసతో కూడ దూరముండవలెను. ప్రజలకు సహాయమందించు అవసరము కూడ గలదు. అపహాస్యము మాత్రమే జరిగే, ఇతరుల పట్ల ఎగతాళి చేయబడే సమావేశముల నుండి దూరముండవలసిన అవసరమున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరో చోట ఇట్లనిరి. దాన ధర్మముల వలన ఆపదలు తొలగిపోవునని అన్ని మతాలలో ఏకాభిప్రాయము గలదు. ఆపద గురించి అల్లాహ్ తఆలా ముందుగానే తెలిపినచో అది వయీద్ (హెచ్చరిక) గల భవిష్యవాణి అనబడును. దాన ధర్మములతో, పశ్చత్తాపముతో, అల్లాహ్ తఆలా వైపు దృష్టిసారించినచో హెచరిక గల బవిష్యవాణీలు తొలగిపోవును. నేను దానములను స్వీకరిస్తానని అల్లాహ్ తఆలా చెప్పినపుడు ఇలా జరగునని తన సత్పురుషులకు అల్లాహ్ తఆలా తెలిపిన విషయములలో కూడ ఆయా దానములను స్వీకరించగలడు. యూనుస్ జాతి గురించి చేసినట్లు హెచ్చిరిక గల భవిష్యవాణి కూడ చేయబడును. అతని జాతి దుఆ, దానము, రోధనతో రక్షించబడెను. వినాశన భవిష్యవాణి తొలగిపోయినది. సందేశహరుల భవిష్యవాణీలు కూడ దాన ధర్మములతో తొలగిపోయినప్పుడు మానవుని స్వంత కర్మల వలన అనగా అల్లాహ్ తఆలాను విస్మరించినందున

సంభవించే కష్టములు ఎందుకు తొలగిపోవు. నిశ్చయముగా తొలగిపోవును. కాని ఇందుకు అల్లాహ్ తఆలా ఆదేశము మేరకే మనము రోధన, దుఆ, దానములు చేయవలెను. ఆం‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా కోపమును దానము చల్లబరచును. దుష్టత్వ మరణమును దూరము చేయును. మరల ఇట్లనిరి. అర్థ ఖర్జూరము ఇచ్చు స్థోమతి యున్నను దానమిచ్చి అగ్ని నుండి తప్పించుకొనుము. కనుక ఈ విషయములను సదా తమ దృష్టిలో యుంచుకొనుము. హృదయపూర్వకముగా వెలువడిన ఇస్తిగ్ఫార్ ముందస్తు పాపముల నుండి కూడ రక్షించును, అల్లాహ్ తఆలా కరుణను ఉద్రేకించును. అతని సామీప్యమును అందించును. ఆం‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లనిరి. అల్లాహ్ తఆలాతో అడిగిన విషయములలో అన్నిటి కంటే ముఖ్యము అతనితో రక్షణ అడుగుట ఇష్టము. వచ్చిన ఆపద కంటే రాబోవు ఆపద నుండి రక్షించుటకు దుఆ అధికంగా ఉపయోగపడునని ఆం‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. ఓ దైవ దాసులారా! మీరు తప్పక దుఆను అలవర్చుకొనుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. పశ్చత్తాపము చేయబడిన పాపము కంటే నిర్లక్ష్య పాపము పెద్దది. ఈ పాపము విషపూరితమై హతమర్చును. పశ్చత్తాపము పడువాడు పాపము చేయనివాని విధముగా యుండును. నిజమైన పశ్చత్తాపము, ఇస్తిగ్ఫార్ చేసిన, తమ గత పాపముల పట్ల క్షమాపణ కోరిన, ఇక ముందు పాపముల నుండి దూరముండు ప్రతిజ్ఞ చేసిన వ్యక్తి పాపములు చేయనివాడగును.

దుఆ యదార్థమును అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా మనలను అనుగ్రహించుగాక! స్వచ్ఛమైన రీతిలో అల్లాహ్ తఆలా ఎదుట మోకరిల్లువారమగుదుముగాక! ఇస్తిగ్ఫార్ వైపు దృష్టి మళ్లించువారమగుదుము గాక! అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుచు తమ గత పాపముల క్షమాపణ యాచించవలెను. ఇక ముందు పాపముల నుండి దూరముందుమని ప్రతిజ్ఞ చేసి అందుకు సంపూర్ణముగా ప్రయత్నించవలెను. ఆపదలు తొలగిపోవుటకు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదించబడే విధముగా దానములు చేయువారమగుదుముగాక! సదా అల్లాహ్ తఆలా మనలను తన సంరక్షణలో వుంచుకొనుగాక! ప్రతి శత్రువు వ్యతిరేకుని ప్రతి దాడి నుండి మనలను రక్షించి, వారిపై తిప్ప వేయుగాక! అల్లాహ్ తఆలా భయము కలిగియున్న దాసులలో మనము పరిగణింపబడుదుము గాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం, ఆం‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలకు మనము వారసులమై, భాగస్వాములగుదుముగాక!

మరీ బర్తావి గారి సతీమణి గౌ॥ సాదా బర్తావీ గారు కోష్ అరబ్‌లో దమిష్క్‌లో మృతి చెందారు. నమాజుల తరువాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివించెదనని హుజూరె అన్వర్ ప్రకటించిరి.

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.................................................................

.................................................................

.................................................................